రాగం : తాళం : గానం :

రచన : డా॥ అందెశ్రీ సంగీతం : కె. రామాచారి

# 197. జయ జయహే

ప ॥ జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం
ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం
తరతరాల చరితగల తల్లీ నీరాజనం
పది జిల్లల నీ పిల్లలు ప్రణమిల్లిన శుభతరుణం
జై తెలంగాణ జై జై తెలంగాణ ॥ జయ జయహే ॥

చ ॥ 1 పోతనదీ పురిటిగడ్డ రుద్రమదీ వీరగడ్డ
గండర గండడు కొమురం భీముడే బిడ్డ
కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప
గోలుకొండ నవాబుల గొప్పవెలుగె చార్మినార్ ॥ జయ జయహే ॥

చ ॥ 2 జానపదా జనజీవన జావళీలు జాలువార
కవిగాయక నైతాళిక కళలా మంజీరాలు
జాతిని జాగృతపరచే గీతలా జనజాతర
అనునిత్యం నీ గానం అమ్మ నీవె మా ప్రాణం ॥ జయ జయహే ॥

చ ॥ 3 సిరివెలుగులు విరజిమ్మే సింగరేణి బంగారం
అణువణువున ఖనిజాలే నీ తనువుకు సింగారం
సహజమైన వనసంపద సక్కనైన పూవులపొద
సిరులుపండె సారమున్న మాగాణియె కద నీ ఎద ॥ జయ జయహే ॥

చ ॥ 4 గోదావరి కృష్ణమ్మలు మన బీళ్ళకు మళ్ళాలి
పచ్చని మాగాణాల్లో పసిడి సిరులు పండాలి
సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగ ఉండాలి
స్వరాష్ట్రమైన తెలంగాణ స్వర్ణయుగం కావాలి ॥ జయ జయహే ॥

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA బాలగాంధర్వ Since 1999